174) ధన్యాసి

ప॥ దైవమా నీవే మమ్ము దయదదలచుటగాక । చేవల నీసేతలెల్ల చెల్లును లోకానను ॥

చ॥ తీపునంజేవేళ నట్టె తేటబులు సింపౌను । పైపై బుణ్యమయితే బాప మింపౌను ।
వోపి జంతువుల కివి వొకట్కొకటి లంకె । చేపట్టి పాపము లెట్టు సేయకుండవచ్చును ॥

చ॥ కడుజలువైతేను గక్కన వేడింపౌను । చెడనివిరతివేళ సిరు లింపౌను ।
వొడలుమోచినవారి కొకటొకటి లంకె । తొడరుభోగాలు మాని తోయ నెట్టువచ్చును ॥

చ॥ యివియు నీమాయయే యిన్నియు నీయాజ్ఞలే । జవళి బ్రాణులకెల్ల సమ్మతైనవి ।
యివల శ్రీవేంకటేశ యిటు నీకే శరణంటి । తవిలి నీవేగతి దాగ నెట్టువచ్చును ॥